క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



భరత్‌కృష్ణకు జ్ఞాపిక అందిస్తున్న పూర్వ విద్యార్థులు

పాల్వంచ: స్థానిక అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2009–13 బ్యాచ్‌కు చెందిన బీటెక్ విద్యార్థులు ఆదివారం కళాశాల ప్రాంగణంలో కలుసుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు పంచుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. కళాశాల సెక్రటరీ టి.భరత్ కృష్ణ మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలవడం కళాశాలకు గర్వకారణం, సమాజంలో ఉత్తమ వ్యక్తులుగా మరింత పేరు సాధించాలని, కళాశాలను మర్చిపోకుండా పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకోవడం అభినందనీయం అన్నారు.

ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం

సూపర్‌బజార్(కొత్తగూడెం): ఓపెన్ ఇంటర్మీడియట్‌లో వయోపరిమితి లేకుండా విద్యను అభ్యసించవచ్చని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ కత్తి రమేష్ ఆదివారం తెలిపారు. ఈనెల 8వ తేదీ నుంచి 31 వరకు ప్రవేశాలు పొందవచ్చని సూచించారు. ప్రతీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు తరగతులను నిర్వహిస్తామని వివరించారు.

రుణమాఫీపై గ్లోబెల్ ప్రచారం

పాల్వంచ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేస్తున్నారని, రైతుమాఫీపై గ్లోబెల్ ప్రచారం చేస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కిలారు నాగేశ్వరరావు ఆరోపించారు. రైతులకు చేస్తానన్న రూ.2లక్షల రుణమాఫీ అరకొరగా కూడా అందలేదన్నారు. ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, అర్హులైన రైతులు సగానికి పైగా మాఫీ కాలేదన్నారు. ఒక్క పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీలోనే 1,839 మంది అర్హులైన రైతులు ఉంటే 591 మందికి మాత్రమే రుణమాఫీ అందిందన్నారు. ఒక్క బ్యాంక్‌లోనే ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని లక్షల మంది రైతులకు అన్యాయం జరిగిందో అర్థం అవుతుందని విమర్శించారు. రైతు భరోసా రూ.15వేలు ఇవ్వలేదని, వృద్ధులకు, వికలాంగులకు పెంచి ఇస్తామన్న పింఛన్ అందలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల పాలనలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ తప్పిందని పేర్కొన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.

రక్తదాన శిబిరం

పాల్వంచ: మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు షేక్.ఖాసీం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ రాంప్రసాద్ శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ... రక్తదానం చేయడం ఎంతో అభినందనీయం అన్నారు.

జూలూరుపాడు: మండల కేంద్రంలో ఆదివారం జేపీఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఫౌండేషన్ నిర్వాహకులు రాజు మాట్లాడుతూ... యువకులు సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి రక్తదానం చేసినట్లు చెప్పారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను ఆయన అభినందించారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధం



పాల్వంచరూరల్: రాఖీలు కొనుగోలు చేస్తున్న యువతులు

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి రాఖీ పండుగ ప్రత్యేకంగా నిలుస్తుంది. ప్రజలు రక్షా బంధన్‌ను సోమవారం జరుపుకోనున్నారు. మార్కెట్‌లో వివిధ డిజైన్లలో రాఖీల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. రూ.5 మొదలు రూ.పదివేల పైన రాఖీలను వ్యాపారులు అమ్మకానికి ఉంచారు. కొందరు వెండి, బంగారంతో ప్రత్యేకంగా రాఖీలను చేయించున్నట్లు జ్యూయలరీ షాపుల యజమానులు తెలిపారు. ఆదివారం రాఖీలు, స్వీట్ల కొనుగోలుతో దుకాణాలు కళకళలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: పాత బస్టాండ్ వద్ద మిఠాయిలు కొనుగోలు చేస్తున్న మహిళలు



కొత్తగూడెంటౌన్: రామవరంలో...



ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్‌లో...



కొత్తగూడెంలో...





జూలూరుపాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రాఖీ, స్వీటు షాపుల వద్ద కొనుగోలు చేస్తున్న స్థానికులు

మార్కెట్‌లో 'బొజ్జ గణపయ్య'





టేకులపల్లిలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణనాథులు

సెప్టెంబర్ 7న వినాయక చవితి పండుగ. ఇంకా 20 రోజులు ఉండగానే టేకులపల్లిలో గణనాథులు కొలువుదీరేందుకు సిద్ధమయ్యారు. వినాయకుడి విగ్రహాలను వ్యాపారులు మార్కెట్‌లో అమ్మకానికి ఉంచారు. 3 అడుగుల నుంచి 11 అడుగుల ఎత్తు, రూ.5వేల నుంచి రూ.40వేల ధరల్లో విగ్రహాలను అమ్ముతున్నట్లు వ్యాపారి గుడిమెట్ల వెంకట నర్సయ్య ఆదివారం తెలిపారు. ఇప్పటికే టేకులపల్లితో పాటు ఇల్లెందు, పాల్వంచ మండలాలకు చెందిన పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాలను కొనుగోలు చేస్తుండడం విశేషం.

– టేకులపల్లి

ప్రజాసమస్యలపై పోరాటం చేస్తాం..

కొత్తగూడెంరూరల్: నిత్యం కష్టజీవుల వెంటఉండి పోరాడే కమ్యూనిస్టులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం ఎస్‌ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం సీపీఐ జిల్లా నిర్మాణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీదన్నారు. కమ్యూనిస్టులు చట్టసభలో ఉంటే ప్రజాసమస్యలపై మరింత పోరాటాలు చేస్తారని ప్రజలు గుర్తించినట్లు చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని ప్రతీ మండలంలో ప్రాతినిధ్యం ఉండే విధంగా నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. దేశంలో ఏదోఒక మూలన మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడానికి కఠిన చట్టాలు రావాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా, సభ్యులు సలిగంటి శ్రీనివాసరావు, బి.అయోధ్య, ముత్యాల విశ్వనాథం, పుల్లారెడ్డి, సారయ్య, ఏపూరి బ్రహ్మం, మున్నా లక్ష్మి, నరాటి ప్రసాద్, వెంకటేశ్వర్లు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

ఇల్లెందు: భక్తిపారవశ్యంతో ఆలయానికి విచ్చేసే భక్తుల మన్ననలు పొందేలా ప్రత్యేక పూజలు, సకల సదుపాయాలు, భక్తి పారవశ్యం ఉట్టిపడేలా ఆలయాభివృద్ధి జరగాలని, అందరికీ అందుబాటులో సేవలు ఉండాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య నూతన కమిటీకి సూచించారు. ఆదివారం ఇల్లెందు శ్రీ హరిహర క్షేత్రం ఆలయ నూతన కమిటీ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాలకవర్గం సభ్యులు కలిసి కట్టుగా ముందుకు సాగాలన్నారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీపాషా, డీఎస్పీ చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ, ఈఓ సూర్యప్రకాశరావు, కమిటీ సభ్యులు కండె రమేష్, శివరాత్రి ఎల్లయ్య, పల్లెర్ల చంద్రశేఖర్, పద్మావతి, విజయ, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

ప్రశాంతంగా పద్మశాలీ సంఘం ఎన్నికలు

ఇల్లెందు: రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం పోలింగ్ జరిగింది. ఇల్లెందులోని పాత బస్టాండ్ సమీపంలో మామిడి సత్య ప్రకాష్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన బూత్‌లో 38 మంది సభ్యులు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. జోనల్ ఆఫీసర్‌గా పద్మ వ్యవహరించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా బొద్దుల శ్రీనివాస్ వ్యవహరించారు. ఎన్నికల్లో బూర మల్లేషం, వాకాటి రాజ్ కుమార్ పోటీ పడుతున్నారు.

టేకులపల్లిలో భారీ వర్షం



సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

టేకులపల్లి: వర్షాలు పడకపోవడం, మరోవైపు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన జనానికి ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కురిసిన భారీ వర్షం ఊరట నిచ్చింది. భారీగా ఉరుములు, మెరుపులతో జనం బెంబేలెత్తారు. టేకులపల్లి సబ్‌స్టేషన్ సమీపంలో పిడుగు పడటంతో సాంకేతిక సమస్య ఏర్పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సిబ్బంది మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ముగిసిన బంజారాల తీజ్ వేడుకలు



తీజ్ వేడుకలో ఊరేగింపు



వేడుకలో బంజారా యువతులు, గ్రామపెద్దలు

టేకులపల్లి: బంజారాల బతుకమ్మ తీజ్ వేడుకలు ఆదివారం రాత్రి సందడిగా ముగిశాయి. ఈనెల 9న వేడుకలు ప్రారంభమయ్యాయి. యువతులు తొమ్మిది రోజుల పాటు గోధుమనారుకు నీరు పోస్తూ ప్రత్యే పూజలు చేశారు. చివరి రోజు పందిళ్ల వద్ద గ్రామపెద్దలతో కలిసి భోగ్ బండారో నిర్వహించారు. బంజారా దేవతలను పూజించారు. సంప్రదాయ దుస్తులను ధరించి తీజ్ బుట్టలతో రామాలయం వరకు ఊరేగింపుగా బయలుదేరారు. ఆటపాటలతో సందడి చేశారు. అనంగరం వాగులో తీజ్ బుట్టలను నిమజ్జనం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు ధరావత్ ప్రేమ్‌చంద్ నాయక్, భూక్యా గన్నా నాయక్, భూక్యా కిషోర్‌సింగ్, బానోతు సక్రు నాయక్, బోడా మంగీలాల్ నాయక్, బోడా లాలు నాయక్ పాల్గొన్నారు.

వైద్యవిద్యార్థి హత్యపై నిరసన

సింగరేణి(కొత్తగూడెం): కోలకతా, జార్ఖండ్‌లో జరిగిన వైద్యవిద్యార్థుల హత్యలకు ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని పీవైఎల్ రాష్ట్ర నాయకురాలు బయ్యా శారద అన్నారు. ఆదివారం స్థానిక కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ దాడులకు ఖండిస్తున్నామన్నారు. ఈరెండు ఘటనల బాధ్యులను గుర్తించి తీవ్రంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నోముల కళావతి, పెద్దగోని ఆదిలక్ష్మి, కల్తి రాములమ్మ, మోకాళ్ల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: కోల్‌కతాలో వైద్యవిద్యార్థిపై అత్యాచారం చేసి హత్య చేయడాన్ని ప్రగతిశీల యువజన సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య తీవ్రంగా ఖండిస్తున్నట్టు పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్ అన్నారు. ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో జరిగిన పీవైఎల్, ఇఫ్టూ, ఏఐకేఎంఎస్ ప్రజాసంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మనువాద భావజాలంతో దేశంలో మహిళలను విలాస వస్తువులుగా పిల్లలు కనే యంత్రాలుగా చూస్తున్నారన్నారు. మనువాద సిద్ధాంతం అమలు చేస్తున్న దేశంలో చట్టసభల్లో మంత్రులు, ఎంపీలు సైతం మహిళలపై కామెంట్లు చేస్తున్న పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఈ సమావేశంలో నోముల భానుచందర్, రావూరి ఉపేందర్‌రావు, కొండపల్లి శ్రీనివాస్, మెస్సు గోపాల్, హర్ష్య, కిన్నెర రాజన్న పాల్గొన్నారు.



సింగరేణి(కొత్తగూడెం): మాట్లాడుతున్న శారద

సుజాతనగర్: కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వేపలగడ్డ గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం గ్రామంలో నిరసన తెలిపారు. పలువురు మాట్లాడుతూ.. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బచ్చలికూర శ్రీనివాసరావు, కొంపల్లి ఐలయ్య, ఉడుగుల శ్రీకాంత్, గంగయ్య, రమాదేవి, పాపమ్మ, పద్మ, భగీరథ పాల్గొన్నారు.



టేకులపల్లిలో మాట్లాడుతున్న రమేష్



సుజాతనగర్: నిరసన తెలుపుతున్న వేపలగడ్డ గ్రామస్తులు

గోదావరి జలాలతో చెరువులు నింపాలి

జూలూరుపాడు: సీతారామ నీళ్లు జూలూరుపాడు మండలానికి ఇచ్చిన తరువాతే ఇతర ప్రాంతాలకు తరలించాలని రాజకీయ, మహిళా, కులసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వినోభానగర్ గ్రామ సమీపంలో సీతారామ రాజీవ్ లింక్ కెనాల్ పనులను నాయకులు పరిశీలించారు. మాట్లాడుతూ.. ప్రతీ చెరువును గోదావరి జలాలతో నింపిన తరువాత వేరే ప్రాంతాలకు తరలించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రీడిజైన్ చేసి లింక్ కెనాల్‌తో ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకెళ్లి ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేస్తోందని పునరాలోచించాలన్నారు. బానోత్ దుర్గాప్రసాద్, మూడ్ నాగరాజు, బానోత్ వీరన్న, తంబర్ల నరసింహారావు, కె.బాబు, బానోత్ లక్ష్మణ్ నాయక్, కొడెం సీతాకుమారి, కుదురుపాక నిర్మల, సత్యావతి, సీత పాల్గొన్నారు.

శ్రావణ బోనాల సందడి



కొత్తగూడెంటౌన్: బోనాల జాతరలో కాళీమాత వేషధారణలో..

పలు గ్రామాల్లో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం బోనాల సందడి నెలకొంది. స్థానికులు గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. మహిళలు, యువతులు తమ ఇళ్ల వద్ద బోనాలు తయారు చేసుకున్న ఊరేగింపు వెళ్లి బొడ్రాయి, శ్రీముత్యాలమ్మ, పోచమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, వర్షాలు కురవాలని, పాడిపంటలు బాగుండాలని అమ్మవారిని వేడుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



జూలూరుపాడు: అనంతారంలో బోనాలతో వస్తున్న మహిళలు



కొత్తగూడెంటౌన్: బోనాలతో తరలివస్తున్న మహిళలు



అమ్మవారి జాతరలో కోనేరు సత్యనారాయణ



జూలూరుపాడు: వినోభానగర్‌లో..



పాల్వంచరూరల్: బోనం ఎత్తుకున్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



ఇల్లెందురూరల్: బోనాలతో ప్రదర్శనగా ఆలయానికి చేరుకుంటున్న మహిళలు



ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు



పాల్వంచ: శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో..

పాపన్న పోరాటం స్ఫూర్తిదాయకం

సూపర్‌బజార్(కొత్తగూడెం): బీఎస్పీ కార్యాలయం వద్ద ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాయి, వీరూ నాయక్, తడికమల్ల దిలీప్, తాటిపాముల హరికృష్ణ, వినయ్, సోను పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: నాగారం గ్రామంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్.పాపారావు, శ్రీరామ్మూర్తి, రాజుగౌడ్, కొండం వెంకన్న, కొండం పుల్లయ్య, చేవుగాని నాగేశ్వరరావు, కాటారపు లక్ష్మీనారాయణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



పాల్వంచరూరల్: నాగారంలో పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ కులస్థులు

జూలూరుపాడు: మండల కేంద్రం జూలూరుపాడులో ఆదివారం రాత్రి గౌడ మండల సంఘం అధ్యక్షుడు బండ్ల మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గంధం పున్నం, బండ్ల వెంకటేశ్వర్లు, డీజే నాగరాజు, బొల్లికొండ రామారావు, గంధం కుమారస్వామి, చీపు ఫణి, పర్సా నాగరాజు, చీపు సత్యనారాయణ, రావుల రామారావు, పాగుగంటి లక్ష్మయ్య, బలగాని సీతారాములు, పానుగంటి కోటయ్య, వెంకటేశ్వర్లు, అనగాని నరసింహారావు, చందర్‌రావు, గంధం రాము, క్లెం శ్రీను, నరసింహారావు, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమ అందరికీ ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం బొమ్మనపల్లిలో గౌడ కులస్తులు ఏర్పాటు చేసిన పాపన్న జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు, బొమ్మనపల్లి గౌడ సంఘం అధ్యక్షులు నలమా శంకర్‌గౌడ్, బుర్ర ధర్మయ్య గౌడ్, గ్రామపెద్దలు దోర్నాల విజయమోహన్ రావు, వ్యాసారపు నరసయ్య, బుర్ర మోహన్ రారావు, యాసారపు రాజేందర్ , బండి శంకర్ , మొగలిగాని శ్రీనివాస్ , వల్లాల కృష్ణ, బండి రాజేష్, యాసారపు మహేష్, రాజు, నల్లమాసు మల్లేశం, వీరసరపు మధు, బొమ్మగాని లింగయ్య, ఈది గణేష్, కిషన్ పాల్గొన్నారు.



సూపర్‌బజార్(కొత్తగూడెం): పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కామేష్



జూలూరుపాడు: సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న గౌడ సంఘం నాయకులు